సంపుటి :02 సంచిక :265 పేజీలు :06

వెల ₹5

అక్షర దర్బార్

www.aksharadarbar.com

Voice of the people

సోమవారం 29, డిసెంబర్ 2025


# అసెంబ్లీ శీతాకాల సమావేశాలు షురూ

- ముందుగా దివంగతులైన ఎమ్మెల్యేలకు శాసనసభ సభ్యుల సంతాపం
- తొలిరోజు సభలో ఆసక్తికర ఘటన
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వద్దకు వెళ్లి పలుకరించిన సీఎం రేవంత్
- సాదాసీదాగా సభ.. జనవరి 2వ తేదీకి సమావేశాలు వాయిదా



5





## కలల వేటలో కడతేరిన ప్రాణాలు!

- అమెరికాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మానుకోట బిడ్డలు దుర్మరణం
- మృతదేహాలను స్వస్థలాలకు రప్పించే పనిలో కుటుంబ సభ్యులు
- భారత విదేశాంగ శాఖ రాష్ట్ర ప్రభుత్వానికి వేడుకోలు

2

కళ్లలో వేల కోటి ఆశలు.. గుండె నిండా ఉన్నత శిఖరాలను అధిరోహించాలనే కసి.. కన్నవారికి కడదాకా అండగా ఉండాలన్న నిశ్చయం. కానీ, ఆ యువతుల కలలను కాలం కనికరించలేదు. కన్నవారి కళ్లలో వెలుగులు నింపేందుకు ఏడు సముద్రాలు దాటి వెళ్లిన ఆ బిడ్డలు.. విగతజీవులుగా తిరిగి వస్తున్నారు. అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం మహబూబాబాద్ జిల్లాలోని రెండు కుటుంబాల్లో తీరని చీకటిని నింపింది. గార్ల మండలానికి చెందిన మేఘనారాణి (25), భావన (24) ప్రయాణిస్తున్న కారు అదుపు తప్పి లోయలో పడిపోవడంతో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. ఎమ్మెస్ పూర్తి చేసి, ఉద్యోగ వేటలో ఉన్న తరుణంలోనే మృత్యువు వారిని కబళించింది. చేతికి వచ్చిన బిడ్డలు శవాలై వస్తున్నారన్న వార్త విని ఆ తల్లి దండ్రులు గుండె పగిలేలా విలపిస్తున్నారు. పార్థివ దేహాలను రప్పించేందుకు ప్రభుత్వం సాయం చేయాలని ఆ దిక్కులేని కుటుంబాలు వేడుకుంటున్నాయి.

-అక్షర దర్బార్, మహబూబాబాద్

# టార్గెట్.. నామినేటెడ్ పోస్టు

- ఇటీవల పీఏసీఎస్, డీసీసీబీ పాలకవర్గాల రద్దు
- ఈసారి నామినేటెడ్ పద్ధతిలో పదవుల కేటాయింపు
- సంక్రాంతిలోపు ప్రక్రియ పూర్తి చేసేందుకు రాష్ట్రసర్కార్ కసరత్తు
- ఎన్నికల ఖర్చు లేకపోవడంతో భారీగా ఆశావహుల ఆశలు
- పదవులు దక్కించుకోవాలని ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు
- ఈ జాబితాలో గత పంచాయతీ ఎన్నికల్లో ఓడినవారు కూడా

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్), జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డీసీసీబీ) పాలకవర్గాలను రద్దు చేసిన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ కోలాహలం మొదలైంది. ఈనెల 19న వెలువడిన అధికారిక ఉత్తర్వులతో ఆశావహుల్లో కొత్త ఉత్సాహాన్నిచ్చింది. ప్రస్తుతం ఆయా స్థానాల్లో ఇన్‌చార్జి అధికారులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆరు జిల్లాల పరిధిలో మొత్తం పీఏసీఎస్‌ల సంఖ్య 99 ఉండగా, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం వాటి సంఖ్యను పెంచే ఆలోచనలో ఉంది. ఇక డీసీసీబీ విషయానికి వస్తే ఉమ్మడి జిల్లాకు కలిపి ఒకే ఒక చైర్మన్ పదవి ఉంది. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత డీసీసీబీలను కూడా జిల్లాల వారీగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ దిశగా మార్పులు జరిగితే ఉమ్మడి జిల్లాలో డీసీసీబీ చైర్మన్ పదవుల సంఖ్య ఆరుకు పెరిగే అవకాశం కనిపిస్తోంది.

– అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి

2




## గడువులోగా పూర్తి చేయాలి

వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులపై కుడా వీసీ చాహత్ బాజ్‌పాయ్


అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన

5

## దైవ దర్శనానికి వెళ్తోస్తుండగా కబళించిన మృత్యువు

- ఖమ్మం జిల్లా తల్లాడ సమీపంలో రోడ్డు ప్రమాదం
- జనగామ జిల్లాకు చెందిన నలుగురు మృత్యువాత

2



# టార్గెట్.. నామినేటెడ్ పోస్టు

- ఇటీవల పీఏసీఎస్, డీసీసీబీ పాలకవర్గాల రద్దు
- ఈసారి నామినేటెడ్ పద్ధతిలో పదవుల కేటాయింపు
- సంక్రాంతిలోపు ప్రక్రియ పూర్తి చేసేందుకు రాష్ట్రసర్కార్ కసరత్తు
- ఎన్నికల ఖర్చు లేకపోవడంతో భారీగా ఆశావహుల ఆశలు
- పదవులు దక్కించుకోవాలని ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు
- ఈ జాబితాలో గత పంచాయతీ ఎన్నికల్లో ఓడినవారు కూడా



అక్షరదర్బార్, ప్రధానప్రతినిధి : తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘాలు (పీఏసీఎస్), జిల్లా కేంద్ర సహకార బ్యాంకులు (డీసీసీబీ) పాలకవర్గాలను రద్దు చేసిన నేపథ్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో రాజకీయ కోలాహలం మొదలైంది. ఈనెల 19న వెలువడిన అధికారిక ఉత్తర్వులతో ఆశావహుల్లో కొత్త ఉత్సాహాన్నిచ్చింది. ప్రస్తుతం ఆయా స్థానాల్లో ఇన్‌చార్జి అధికారులు బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ఆరు జిల్లాల పరిధిలో మొత్తం పీఏసీఎస్‌ల సంఖ్య 99 ఉండగా, పునర్వ్యవస్థీకరణ ప్రక్రియలో భాగంగా ప్రభుత్వం వాటి సంఖ్యను పెంచే ఆలోచనలో ఉంది. ఇక డీసీసీబీ విషయానికి వస్తే ఉమ్మడి జిల్లాకు కలిపి ఒకే ఒక చైర్మన్ పదవి ఉంది. కొత్త జిల్లాల ఏర్పాటు తర్వాత డీసీసీబీలను కూడా జిల్లాల వారీగా ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనలపై ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ దిశగా మార్పులు జరిగితే ఉమ్మడి జిల్లాలో డీసీసీబీ చైర్మన్ పదవుల సంఖ్య ఆరుకు పెరిగే అవకాశం కనిపిస్తోంది.

### - నామినేటెడ్ పద్ధతిలో

ఈసారి సహకార పదవుల కేటాయింపు నామినేటెడ్ కావడంతో ఎన్నికల ఖర్చు, శ్రమ తప్పుతాయని ఆశావహులు భావిస్తున్నారు. ఎట్టిపరిస్థితుల్లోనూ పదవులు దక్కించుకోవాలనే ఉత్సుకతతో వారున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సహకార సంఘాల ఎన్నికలు రాజకీయంగా, ఆర్థికంగా భారీ ప్రభావం చూపుతుంటాయి. డైరెక్టర్ పదవుల నుంచి చైర్మన్ వరకూ ఎన్నికలు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా మారడం, డబ్బు ఖర్చు, రాజకీయ జోక్యం, ఫిరాయింపులు, గ్రామాల్లో విభేదాలు వంటి పరిణామాలు తరచూ చోటు చేసుకుంటున్నాయి. ఈ పరిస్థితుల నేపథ్యంలో ఎన్నికలకు బదులుగా నామినేషన్ విధానంలో పాలకవర్గాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు సమాచారం.

### - డీసీఎంఎస్ ల విషయంలో

సహకార మార్కెటింగ్ సొసైటీ (డీసీఎంఎస్) పదవుల విషయంలోనూ ఇదే తరహా ఉత్కంఠ నెలకొంది. వ్యవసాయ మార్కెటింగ్ రంగంలో కీలకమైన డీసీఎంఎస్ పాలకవర్గాలను కూడా నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేయనుండటంతో ఆశావహుల సంఖ్య అమాంతం పెరిగింది. రానున్న సంక్రాంతి పండుగ లోపు ఈ పదవుల భర్తీ ప్రక్రియ పూర్తి చేయాలని సర్కార్ భావిస్తుండటంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతన ఉత్సాహం కనిపిస్తోంది. ప్రతి పీఏసీఎస్‌లో చైర్మన్, వైస్ చైర్మన్‌తో పాటు 11 మంది డైరెక్టర్లు కలిపి మొత్తం 13 మందికి పదవులు దక్కే అవకాశం ఉంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వందలాది డైరెక్టర్ పదవులు అందుబాటులోకి రానుండటంతో ద్వితీయ శ్రేణి నాయకత్వం ఈసారి ఎలాగైనా పదవి దక్కించుకోవాలని గట్టి పట్టుదలతో ఉంది.

### - పంచాయతీ ఎన్నికల్లో ఓడిన వారూ..

ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి పాలైన నాయకులు కూడా ఈసారి సహకార పదవుల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని చూస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో చేజారిన పదవులను సహకార సంఘాల ద్వారా భర్తీ చేసుకోవచ్చనే ఆలోచనలో వారు ఉన్నారు. ఇప్పటికే ఉమ్మడి జిల్లాలోని పలువురు నేతలు తమ నియోజకవర్గ ఎమ్మెల్యేల చుట్టూ ప్రదక్షిణలు మొదలుపెట్టారు. తమ విధేయతను చాటుకుంటూ పదవుల రేసులో ముందుండాలని ప్రయత్నిస్తున్నారు. జిల్లాల వారీగా ఉన్న సీనియర్ నాయకులను, మంత్రులను ప్రసన్నం చేసుకునేందుకు ఆశావహులు తమ గాడ్‌ఫాదర్ల ద్వారా ఒత్తిడి పెంచుతున్నారు. సహకార సంఘాల్లో సభ్యత్వం ఉన్న రైతులకు మాత్రమే ఈ పదవుల్లో అవకాశం ఉంటుందని నిబంధన ఉన్నప్పటికీ పార్టీ కోసం కష్టపడిన వారికే ప్రాధాన్యం ఇవ్వాలని క్షేత్రస్థాయి కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదవుల్లో కొనసాగిన వారిని తొలగించడంతో తమకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ శ్రేణులు విశ్వసిస్తున్నాయి. ముఖ్యంగా వలస నేతల కంటే పార్టీని నమ్ముకున్న పాత కార్యకర్తలకు ఈసారి పెద్దపీట వేయాలని నాయకత్వంపై ఒత్తిడి పెరుగుతోంది. డీసీసీబీ చైర్మన్ వంటి కీలక పదవులపై జిల్లా స్థాయి బడా నేతలు కన్నేయగా గ్రామ స్థాయి నేతలు పీఏసీఎస్ డైరెక్టర్ పదవుల కోసం తీవ్రంగా శ్రమిస్తున్నారు.

---

# 'పంచాయతీ' అప్పు

- ఎన్నికల్లో గెలిచినా, ఓడినా భారంగా పరిణమించిన అప్పు
- పదవీ బాధ్యతలు స్వీకరించిన సర్పంచుల్లోనూ అంతర్మథనం




అక్షరదర్బార్, పరకాల: పంచాయతీ ఎన్నికల్లో విజయం సాధించిన సర్పంచ్ లు పదవీ బాధ్యతలు చేపట్టినా, వారిలో ఆనందం కంటే ఆందోళనే ఎక్కువగా కనిపిస్తోంది. సర్పంచ్ పదవికి పోటీ చేసిన అభ్యర్థుల్లో గెలిచిన, ఓడిన వారు అప్పుల భారంతో సతమత మవుతున్నారని గ్రామాల్లో చర్చ సాగుతోంది. హనుమకొండ జిల్లా పరకాల, నడికూడ మండలాల్లోని గ్రామాల్లో సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేసిన పలువురు ఒక్కొక్కరు రూ.10 లక్షల నుంచి రూ.30 లక్షల వరకు ఖర్చు చేసినట్లు ప్రచారం జరుగుతోంది. గెలుపొందినవారు పదవిని దక్కించుకున్నా, ఖర్చుల భారం తీరక అప్పుల పాలైన పరిస్థితి నెలకొంది. ఇక ఓడిపోయిన అభ్యర్థులు పూర్తిగా అప్పుల ఊబిలో చిక్కుకుని ఆర్థికంగా కుదేలవుతున్నారని ఆయా గ్రామస్తులు చెబుతున్నారు.

### - ఖర్చుల లెక్క తారుమారు

ఎన్నికల ముందు వేసుకున్న ఖర్చుల అంచనాలు ఒకలా, గెలిచిన తర్వాత ఎదురయ్యే వాస్తవ పరిస్థితులు మరోలా ఉన్నాయని కొందరు నూతన సర్పంచులు వాపోతున్నారు. గ్రామాభివృద్ధి లక్ష్యంగా 'మొదటి పౌరుడు'గా నిలబడ్డామని, కానీ ఇప్పుడు అప్పులే మిగిలితే అభివృద్ధి ఎలా సాధ్యమవుతుందనే సందిగ్ధతలో ఉన్నట్లు వారు పేర్కొంటున్నారు.

### - సానుభూతి రాజకీయాలపై ఆశలు

ఓడిపోయిన అభ్యర్థుల్లో కొందరు, భవిష్యత్తులో ఎంపీటీసీ, జడ్పీటీసీ వంటి పదవుల కోసం మళ్లీ ఎన్నికలలో పోటీ చేస్తే సానుభూతి ఓట్లు దక్కుతాయనే ఆశతో ఉన్నట్లు సమాచారం.

### - ఓటర్లలో మార్పు అవసరం

డబ్బులకు లొంగకుండా ప్రజలు స్వచ్ఛందంగా ఓటు వేస్తేనే ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. డబ్బులు తీసుకుని ఓటు వేయడం వల్ల ఒక్కరోజు లాభం తప్ప, పోటీలో నిలబడిన కుటుంబాలు ఆర్థికంగా నాశనమవుతున్నాయని వారు హెచ్చరిస్తున్నారు. ప్రజల్లో మార్పు వస్తేనే ప్రజా ప్రతినిధులు బాధ్యతగా సేవ చేస్తారని, అప్పుడే వారిని ప్రశ్నించే హక్కు ప్రజలకు సార్థకం అవుతుందని పేర్కొంటున్నారు.

---

# దైవ దర్శనానికి వెళ్లొస్తుండగా కబళించిన మృత్యువు


- ఖమ్మం జిల్లా తల్లాడ సమీపంలో రోడ్డు ప్రమాదం
- జనగామ జిల్లాకు చెందిన నలుగురు మృత్యువాత
- మరో యువకుడికి తీవ్రగాయాలు




అక్షరదర్బార్, స్టేషన్ ఘణపురం: ఖమ్మం జిల్లా తల్లాడ సమీపంలో సోమవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకున్నది. ప్రమాదంలో జనగామ జిల్లాకు చెందిన నలుగురు ప్రాణాలు కోల్పోయారు. విహార యాత్ర ముగించుకొని సంతోషంగా ఇంటికి వస్తున్న ఐదుగురు మిత్రులను లారీ రూపంలో వచ్చిన మృత్యువు కబళించింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జనగామ జిల్లా జఫర్ గడ్ మండలం ఉప్పుగల్లుకు చెందిన బాలకృష్ణ, అనిల్, అజయ్, స్టేషన్ ఘనపూర్ కు చెందిన క్రాంతి, రాకేశ్  నాలుగు రోజుల క్రితం ఒడిశాలోని పూరీ జగన్నాథ ఆలయ దర్శనం కోసం వెళ్లారు. దైవ దర్శనం పూర్తి చేసుకుని కారులో ఇంటికి చేరుకుంటుండగా, మార్గమధ్యంలో వాహనాన్ని లారీ ఢీకొట్టింది. ప్రమాదంలో తీవ్రగాయాల పాలై అక్కడికక్కడే బాలకృష్ణ, అనిల్ ప్రాణాలు కోల్పోయారు. క్రాంతి, రాకేశ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. అజయ్ అనే యువకుడు ప్రాణాలతో పోరాడుతున్నాడు.

# ఉన్నత చదువుల కోసం వెళ్లి తిరిగిరాని లోకాలకు..

- అమెరికాలోని కాలిఫోర్నియాలో రోడ్డు ప్రమాదం
- మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు యువతుల దుర్మరణం
- మృతదేహాలను స్వస్థలాలకు రప్పించే పనిలో కుటుంబ సభ్యులు
- భారత విదేశాంగశాఖ, రాష్ట్రప్రభుత్వానికి వేడుకోలు





అక్షరదర్బార్, మహబూబాబాద్ : అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తెలంగాణలోని మహబూబాబాద్ జిల్లాకు చెందిన ఇద్దరు యువతులు ప్రాణాలు కోల్పోయారు. కాలిఫోర్నియాలో ఈ ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. తెలిసిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా గార్ల మండలానికి చెందిన పుల్లఖండం మేఘనారాణి (25), కడియాల భావన (24) మూడేళ్ల క్రితం ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. ఒహియోలోని యూనివర్సిటీ ఆఫ్ డేటన్ లో ఎమ్మెస్ పూర్తి చేశారు. ప్రస్తుతం వారిద్దరూ ఉద్యోగాన్వేషణలో ఉన్నారు. కాగా, వీరు ఆదివారం సాయంత్రం కొందరు స్నేహితులతో కలిసి రెండు కార్లలో కాలిఫోర్నియాకు వెళ్లారు. అలబామా హిల్స్ రోడ్డులో కారు అదుపు తప్పి లోయలో పడిపోయింది. ఈ ఘటనలో మేఘన, భావన అక్కడికక్కడే మరణించగా మరో ఇద్దరు స్నేహితులు గాయపడ్డారు. మేఘన తండ్రి నాగేశ్వరరావు గార్లలో మీ– సేవ కేంద్రం నిర్వహిస్తుండగా, భావన తండ్రి ముల్కనూరు ఉప సర్పంచ్‌గా ఇటీవల ఎన్నికయ్యారు. ఉన్నత స్థితికి చేరుకుంటారని ఆశించిన బిడ్డలు విగతజీవులుగా మారడంతో ఆ కుటుంబాల్లో తీరని వేదన నెలకొంది. మృతదేహాలను స్వగ్రామాలకు తీసుకురావడానికి సహాయం చేయాలని వారి కుటుంబ సభ్యులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరుతున్నారు. స్థానిక ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు బాధితుల కుటుంబాలను పరామర్శించి, పార్థివ దేహాల తరలింపు విషయంలో విదేశీ రాయబార కార్యాలయంతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు.

# డెడ్ లైన్ జనవరి 5

- మేడారం జాతరకు విద్యుత్ సరఫరా పనులపై ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి
- పార్కింగ్ ఏర్పాటు స్థలాలు, గద్దెల వద్ద 4 పోల్స్ స్ట్రక్చర్ పనుల పరిశీలన



అక్షరదర్బార్, మేడారం: మేడారం జాతరకు విద్యుత్ సరఫరా పనులను జనవరి 5 వరకు పూర్తి చేయాలని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ఆదేశించారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారంలో జరుగుతున్న విద్యుత్ పనులను సోమవారం ఆయన పర్యవేక్షించారు. ముందుగా జాతర కొరకు కొత్తగా నిర్మిస్తున్న33/11 కేవీ నార్లాపూర్ సబ్ స్టేషన్ ను సందర్శించి జనవరి 10 వరకు ఛార్జ్ చేయాలని అధికారులకు సూచించారు. ప్రత్యామ్నాయ విద్యుత్ సరఫరా కొరకు మేడారం టెంపుల్ వద్ద ఏర్పాటు చేసిన 4 పోల్ ల స్ట్రక్చర్ పనులను పరిశీలించారు. కాలానుగుణంగా నిర్దేశించుకున్న పనులన్ని పూర్తి చేయాలని సూచించారు. మేడారం పార్కింగ్ కొరకు ఏర్పాటు చేసే వెంగళాపూర్, చింతల్ క్రాస్ రోడ్, నార్లాపూర్ స్థలాలను పరిశీలించి తగు సూచనలు చేశారు. అలాగే స్తూపం జంక్షన్, హరిత జంక్షన్, ఆర్టీసీ జంక్షన్, కన్నెపల్లి రోడ్, కన్నెపల్లి దేవాలయం పరిసర ప్రాంతాలు క్షుణంగా పరిశీలన చేసి, ఎక్కడ అంతరాయం లేకుండా జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. అనంతరం పస్రా సెక్షన్ ఆఫీస్ లో కొత్తగా నిర్మిస్తున్న కంట్రోల్ రూం, డ్యూటీ రూమ్ నిర్మాణం పనులను నేరుగా పర్యవేక్షించారు. అలాగే గట్టమ్మ ఆలయం వద్ద కొత్తగా నిర్మిస్తున్న 33/11 కేవీ సబ్ స్టేషన్ కూడా జాతర వరకు అందుబాటులోకి రావాలని అన్నారు. వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా ముందుగానే అన్ని పనులు పూర్తి చేయాలని, జాతరను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ కే రాజు చౌహాన్, ములుగు ఎస్ఈ ఆనందం, డీఈ పి నాగేశ్వర రావు, డీఈ సదానందం, అనిల్ కుమార్, ఈఈ సివిల్ వెంకట్ రామ్, ఏడీఈలు రాజేష్, వేణు గోపాల్, సందీప్ పాటిల్ తదితరులు పాల్గొన్నారు .




# నూతన గ్రంథాలయం ఏర్పాటు చేయాలి

అక్షర దర్బార్, చిట్యాల: చిట్యాల మండల కేంద్రంలో అన్ని వసతులతో కూడిన నూతన గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని అంబేద్కర్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు సోమవారం స్థానిక ఎమ్మార్వో ఇమామ్ బాబాకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ, పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే నిరుద్యోగ యువతకు ఉపయోగపడే విధంగా అన్ని రకాల స్టడీ మెటీరియల్, చదువుకు అనుకూల వాతావరణం కలిగిన నూతన గ్రంథాలయ భవనాన్ని నిర్మించాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ప్రస్తుతం ఉన్న గ్రంథాలయం పూర్తిస్థాయిలో శిథిలావస్థకు చేరి మూతపడటంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రంథాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం తగిన నిధులు మంజూరు చేయాలని, అలాగే మండల కేంద్రంలో గ్రంథాలయం ఏర్పాటు విషయంలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చొరవ తీసుకోవాలని సురేష్ కోరారు. ఈ కార్యక్రమంలో వంశీ కృష్ణ, సాయి పాల్గొన్నారు.

# ఉప సర్పంచ్ గా జర్నలిస్ట్ శ్రీనివాసరెడ్డి



అక్షర దర్బార్, నడికూడ: నడికూడ మండలం చర్లపల్లి గ్రామానికి చెందిన జర్నలిస్ట్ మామిడాల శ్రీనివాసరెడ్డి ఉప సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించారు. స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి రెండవ వార్డు సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఆయనను వార్డు సభ్యులు ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో పలువురు జర్నలిస్టులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఆయనను ఘనంగా అభినందించారు. ఉప సర్పంచ్‌గా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం మామిడాల శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, గ్రామస్తులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎఫ్ఆర్వో డోలి శంకర్**



అక్షర దర్బార్, ములుగు ప్రతినిధి : ములుగు జిల్లాలో పెద్దపులి సంచరిస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా అటవీ శాఖ అధికారి డోలి శంకర్ సూచించారు. ఆదివారం రాత్రి భూపాలపల్లి అడవిలో నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా పులిని చూసినట్లు సమాచారం అందిందని తెలిపారు. సమాచారం మేరకు ములుగు, అబ్బాపూర్, జకారం, పందికుంట బీట్లలో అటవీ సిబ్బంది పులి అడుగుజాడలను గుర్తించారని, పందికుంట నర్సరీలో కంచె దాటే సమయంలో విరిగిన ఫెన్సును గుర్తించినట్లు చెప్పారు. ములుగు జిల్లాలో పులి సంచారం ఇది నాలుగోసారి అని వెల్లడించారు. మదన పల్లి, జగ్గన్నపేట, పత్తిపల్లి, పొట్లపూర్, పాంచొత్కూలపల్లి, రాయనిగూడెం, సర్వాపూర్ తదితర గ్రామాల పరిసరాల్లో పులి సంచరించే అవకాశం ఉన్నందున వ్యవసాయ కూలీలు, పశువుల కాపరులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పులికి హాని కలిగిస్తే వైల్డ్‌లైఫ్ యాక్ట్ ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



# ముందస్తు అరెస్టులు సిగ్గుచేటు

**మాజీ సర్పంచి తిప్పర్తి సాంబశివరెడ్డి**

అక్షరదర్బార్, పరకాల: అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన మాజీ సర్పంచులను ముందస్తుగా అరెస్ట్ చేయడం సిగ్గుచేటు చర్యని మాజీ సర్పంచి తిప్పర్తి సాంబశివరెడ్డి తీవ్రంగా మండిపడ్డారు. ఈ చర్య రాష్ట్ర ప్రభుత్వ నియంతృత్వ పాలనకు నిదర్శనమని ఆయన విమర్శించారు. ప్రజల చేత ఎన్నుకోబడిన మాజీ గ్రామ పాలకులను నేరస్తుల్లా వ్యవహరించడం ప్రజాస్వామ్యంపై ప్రత్యక్ష దాడి అని పేర్కొన్నారు. గ్రామాల్లో అభివృద్ధి పనులు చేసి, వాటికి సంబంధించిన బిల్లులు కోరితే పోలీసు బలంతో గొంతు నొక్కడం అత్యంత దుర్మార్గమని అన్నారు. ప్రశ్నించే ప్రతి ఒక్కరిపై అరెస్టులు చేయడం ప్రజాస్వామ్య ప్రభుత్వ లక్షణం కాదని స్పష్టం చేశారు.వెంటనే ముందస్తుగా అరెస్ట్ చేసిన రాయపర్తి సర్పంచ్ రావుల సరిత రాజిరెడ్డి, కామారెడ్డి సర్పంచ్ పల్లి బుర్ర రాజయ్య, పోచారం సర్పంచ్ పెండ్లి బాపురెడ్డిలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఉప్పరపల్లిలో ఉపాధి పనులు ప్రారంభం



అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండలం ఉప్పరపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులను గ్రామ సర్పంచ్ ఏర్పుల సునీత కుమారస్వామి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుపేదలకు ఉపాధి కల్పించే ఈ పథకాన్ని గ్రామంలో విస్తృతంగా అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆవుల ఐలయ్య, వార్డు సభ్యులు జనీగల అనిల్ కుమార్, జీజుల వరలక్ష్మి , రాజబోయిన శ్రీను, బోనగిరి జ్యోతి, కుండే కుమారస్వామి, కంచ రాజ్ కుమార్, తండ సంపత్ కుమార్, సుదగాని మమత, బండారు ప్రియాంక, మంద ప్రవీణ్, ఫీల్డ్ అసిస్టెంట్ మంచాల కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# పిల్లల్ని అంగన్వాడీ సెంటర్లకు పంపాలి

అక్షర దర్బార్, చిట్యాల : మూడు నుంచి ఆరు సంవత్సరాల లోపు పిల్లలందరినీ తప్పనిసరిగా అంగన్వాడీ సెంటర్లకు పంపించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ జయప్రద కోరారు. భావుసింగ్‌పల్లి, చెంచు కాలనీ అంగన్వాడీ కేంద్రాల్లో నిర్వహించిన ఆరోగ్య లక్ష్మి సమావేశంలో అంగన్వాడీ కార్యక్రమాలపై ఆమె అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజేశ్వరరావు, ఉపసర్పంచ్ చంద్రమౌళి పాల్గొని సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పిల్లలకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు.

# సన్మాన సభ ..



అక్షరదర్బార్, పరకాల: నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో కాంగ్రెస్ వార్డ్ మెంబర్స్ గుర్రాల కళావతి సాంబరెడ్డి, కిన్నెర సరళ రమేష్, నాగుర్ల శ్రీనివాస్ ను సన్మానించారు. కార్యక్రమంలో నడికూడ మండల అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, గ్రామ కమిటీ అధ్యక్షులు కుమారస్వామి, ప్రధాన కార్యదర్శి రాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు సంబరెడ్డి, యూత్ నాయకులు పాడి వివేక్ రెడ్డి, హనుమాన్ టెంపుల్ డైరెక్టర్ నెట్టె బాలరాజ్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తిప్పర్తి తిరుపతి రెడ్డి, అవుల సుమన్, కోడెపాక ప్రశాంత్, బుర్ర సురేందర్ పాల్గొన్నారు.

# ఉచితంగా నట్టల నివారణ మందుల పంపిణీ

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల కేంద్రంలో మంగళవారం మేకలు, గొర్రెలకు ఉచితంగా నట్టల నివారణ మందులు త్రాగించడం జరుగుతుందని ఫస్ట్ చిట్యాల పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ వెంకన్న తెలిపారు. గ్రామంలోని గొర్రెల కాపరులు అందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకుని తమ పశువులకు నట్టల నివారణ మందులు త్రాగించాలని ఆయన కోరారు.



# రైతాంగాన్ని ఇబ్బందులకు గురి చేయొద్దు

**ఎంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

అక్షర దర్బార్, నల్లబెల్లి : యూరియాపై రైతులకు ఇచ్చే సబ్సిడీని ఎత్తివేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం స్లాట్ బుకింగ్ విధానాన్ని తీసుకువచ్చిందని, ఈ విధానాన్ని వెంటనే ఉపసంహరించుకోకపోతే రైతుల ఆగ్రహానికి గురికావాల్సి వస్తుందని ఎంసిపిఐ (యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ హెచ్చరించారు. సోమవారం నల్లబెల్లి మండల కేంద్రంలో జరిగిన ఎంసిపిఐ(యు) మండల కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఎరువులు సకాలంలో అందక రైతులు ఇప్పటికే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, పట్టా భూములకే యూరియా సరఫరా చేస్తామనడం అన్యాయమన్నారు. ఈ విధానం రైతాంగానికి తీవ్ర నష్టాన్ని కలిగిస్తుందని విమర్శించారు.సమావేశంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబ బాబూరావు, డివిజన్ కార్యదర్శి ఎండి రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి పాల్గొన్నారు.



# మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం

అక్షర దర్బార్, కేసముద్రం : కేసముద్రం మండలం క్యాంపు తండా గ్రామపంచాయతీ పరిధిలోని వనాలకుంట తండాలో ఎంపీ పోరిక బలరాం నాయక్ మంజూరు చేసిన రూ.5 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన మినరల్ వాటర్ ప్లాంట్‌ను నూతన సర్పంచ్ ధరావత్ కైక సోమవారం ప్రారంభించారు. సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన వెంటనే ప్రజల అవసరాల దృష్ట్యా ఈ అభివృద్ధి పనిని ప్రారంభించడం విశేషంగా నిలిచింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాగునీటి కాలుష్యంతో గ్రామంలో కిడ్నీ వ్యాధులు పెరుగుతున్న పరిస్థితిని గుర్తించి ఎంపీ మినరల్ వాటర్ ప్లాంట్ మంజూరు చేయడం గిరిజనుల ఆరోగ్య పరిరక్షణకు కీలకమని అన్నారు.  కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ ధరావత్ రవి, ఉపసర్పంచ్ శేఖర్, వార్డు సభ్యులు అరుణ, సునీత, అనూష, సరిత, లాలు సృజన్ పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

**కలెక్టర్ రాహుల్ శర్మ**



అక్షర దర్బార్, భూపాలపల్లి : ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. సోమవారం ఐడీఓసీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజలు ఆశతో సమర్పించే సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సత్వరంగా పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి కేవలం దరఖాస్తుల స్వీకరణకే కాకుండా, సమస్యల పరిష్కార వేదికగా భావించాలని తెలిపారు. కార్యక్రమంలో మొత్తం 56 దరఖాస్తులు అందగా, వాటిలో 48 దరఖాస్తులను తక్షణ పరిష్కారానికి ఎండార్స్‌మెంట్ చేశారు. ప్రజల సమస్యల పరిష్కారంలో జాప్యం ఉండకూడదని కలెక్టర్ స్పష్టం చేశారు.

# అప్పుల భారంతో కౌలు రైతు ఆత్మహత్య



అక్షర దర్బార్, దుగ్గొండి : దుగ్గొండి మండలం మైసంపల్లి గ్రామానికి చెందిన 38 ఏళ్ల మోకిడి రాజు అప్పుల భారంతో ఆత్మహత్యకు పాల్పడ్డాడు. రాజు కూలి పనులు చేసేవాడిగా, గ్రామంలోని ఒక రైతు వద్ద 5 ఎకరాల వ్యవసాయ భూమిని కౌలు తీసుకుని సాగు చేస్తున్నాడు. పంటల పెట్టుబడి నిమిత్తం తీసుకున్న అప్పుకు సరిపడా దిగుబడి రాకపోవడంతో తీవ్ర మనస్తాపానికి గురై, భార్య, పిల్లలు ఇంట్లో లేని సమయంలో ఉరి వేసి ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికులు 108 ద్వారా ఆసుపత్రికి తరలించగా, రాజు అప్పటికి మృతి చెందాడు. మృతుడికి భార్య రమ, ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. దుగ్గొండి ఎస్ఐ రావుల రణధీర్ రెడ్డి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# అబాకస్ పోటీల్లో బాలాజీ విద్యార్థుల ప్రతిభ



అక్షర దర్బార్, నర్సంపేట : బాలాజీ టెక్నో స్కూల్, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్, అక్షరాధా స్కూల్ విద్యార్థులు హన్మకొండ బిషప్ బెరట్ హైస్కూల్లో జరిగిన అబాకస్ జోనల్ లెవల్ పోటీలలో ఉత్తమ ఫలితాలు సాధించారు. సీనియర్ లెవెల్ 2లో బి. యశ్వంత్ (5వ తరగతి) మొదటి స్థానం, జూనియర్ లెవెల్ 1లో బి. మన్విత్రావ్ (4వ తరగతి) రెండవ స్థానం, బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్ విద్యార్థి కే. లిఖిత (రెండవ తరగతి) మొదటి స్థానం, విజువలైజేషన్ విభాగంలో కే. సాకేత్ చౌహాన్ (4వ తరగతి) మొదటి స్థానం, స్టార్ జూనియర్ లెవెల్ 3లో ఎస్. కౌశిక్ రెడ్డి (రెండవ తరగతి) రెండవ స్థానం సాధించారు. వీరు స్టేట్ లెవెల్ కు ఎంపికయ్యారు. బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ. రాజేంద్ర ప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ వనజ మేడం విద్యార్థులను, తల్లిదండ్రులను, అబాకస్ టీచర్స్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, మూడు స్కూల్ ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# చైనా మంజాపై నిషేధం

**–ఉల్లంఘిస్తే కఠిన చర్యలు : ఎస్పీ**

అక్షర దర్బార్, భూపాలపల్లి క్రైమ్: సంక్రాంతి పండుగను దృష్టిలో ఉంచుకుని జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధిలో నిషేధించిన చైనా మంజాను విక్రయించినా, వినియోగించినా కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ సిరిసెట్టి సంకీర్త్ హెచ్చరించారు. చైనా మంజా వినియోగం వల్ల ప్రజలు, వాహనదారులు, పక్షులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు, వినియోగం జరిగితే పర్యావరణ పరిరక్షణ చట్టం–1986 ప్రకారం కేసులు నమోదు చేస్తామని స్పష్టం చేశారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీసీఎస్ పోలీసులు చైనా మంజా విక్రయించే దుకాణాలపై ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ప్రజలు చైనా మంజాను ఉపయోగించకుండా సాధారణ దారాలతో గాలిపటాలు ఎగురవేయాలని, ఎక్కడైనా చైనా మంజా విక్రయాలు లేదా వినియోగం కనిపిస్తే డయల్–100కు సమాచారం ఇవ్వాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు.



# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కృషి చేయాలి

**గ్రామీణ వైద్యుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరేంద్రుల శ్రీనివాస్**

అక్షర దర్బార్, నల్లబెల్లి : నల్లబెల్లి మండలంలో నూతన సర్పంచ్‌తో పాటు అన్ని గ్రామ సర్పంచులు గ్రామాల అభివృద్ధిలో ముందుండాలని గ్రామీణ వైద్యుల సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు నరేంద్రుల శ్రీనివాస్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో స్థానిక సర్పంచ్ నాగెల్లి జ్యోతి ప్రకాష్, ఉపసర్పంచ్ గుమ్మడి వేణును శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామీణ వైద్యులు పేదలకు వైద్య సేవలు అందిస్తూ రాజకీయ, సామాజిక రంగాల్లోనూ ముందుకు సాగుతున్నారని, సర్పంచ్ ఎన్నికల్లో జ్యోతి గెలుపుపై శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నర్సంపేట డివిజన్ అధ్యక్షులు తాబోయిన స్వామినాథ్, మండల కోశాధికారి ఎండి సుబానుద్దిన్, గ్రామీణ వైద్యులు పాల్గొన్నారు.

# పరకాలలో సమస్యలను పరిష్కరించాలి

**కమిషనర్  కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నేతలు**



అక్షర దర్బార్, పరకాల : పరకాల పట్టణంలో నెలకొన్న పలు ప్రజా సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ పరకాల పట్టణ శాఖ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం సమర్పించారు. బిజెపి పట్టణ శాఖ అధ్యక్షులు గాజుల నిరంజన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. డివైడర్ విస్తరణ పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చేపట్టాలని, బస్టాండ్ జంక్షన్ అభివృద్ధిలో చిరు వ్యాపారులకు న్యాయం చేయాలని, పనిచేయని రోడ్డు క్లీనింగ్ మెషీన్‌ను వెంటనే వినియోగంలోకి తేవాలని కోరారు. అలాగే పాత పోస్టుమార్టం రోడ్డులో అపరిశుభ్రత సమస్యను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి సంగా పురుషోత్తం, నాయకులు మార్త రాజభద్రయ్య, ధర్నా నారాయణదాసు, కుక్కల విజయ్ కుమార్,బిజెపి నాయకులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# పేదల అభివృద్ధే కాంగ్రెస్ ధ్యేయం

**కాంగ్రెస్ మండల అధ్యక్షులు బుచ్చిరెడ్డి**



అక్షర దర్బార్, శాయంపేట: భారతదేశానికి స్వాతంత్రం తీసుకురావడంలో కాంగ్రెస్ పార్టీ క్రియాశీల పాత్ర పోషించిందని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ 141వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశ స్వాతంత్రం కోసం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అనేకమంది మహానుభావులు ఐక్యంగా పోరాడి అపూర్వ త్యాగాలు చేశారని, వారి సేవలు దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మారేపల్లి రవీందర్, దుబాస్ కృష్ణమూర్తి, నిమ్మల రమేష్, హైదర్, మారపల్లి వరద రాజు, రఫీ, మస్క కుమార స్వామి, బడుగు అశోక్, చల్ల గోపాల్ రెడ్డి, బూర రమేష్, సునీల్, రాజు, తిరుపతి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



# అసెంబ్లీ శీతాకాల సమావేశాలు షురూ

- ముందుగా దివంగతులైన ఎమ్మెల్యేలకు శాసనసభ సభ్యుల సంతాపం
- తొలిరోజు సభలో ఆసక్తికర ఘటన
- బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వద్దకు వెళ్లి పలుకరించిన సీఎం రేవంత్
- సాదాసీదాగా సభ.. జనవరి 2వ తేదీకి సమావేశాలు వాయిదా

అక్షరదర్బార్, హైదరాబాద్ : తెలంగాణ అసెంబ్లీ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమ య్యాయి. ఉభయ సభలు ఉదయం 11 గంటలకు కొలువుదీరాయి. ఈ సమావేశాలకు ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత, గజ్వేల్ ఎమ్మెల్యే కేసీఆర్ హాజరు కావడం ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చాలా కాలం తర్వాత ఆయన సభకు రావడంతో రాజకీయ సందడి నెలకొంది. సభ ప్రారంభమైన వెంటనే దివంగత మాజీ ఎమ్మెల్యేలకు సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు. రాంరెడ్డి దామోదర్ రెడ్డి, కొండా లక్ష్మారెడ్డి సేవలను స్మరిస్తూ సంతాప తీర్మానాలు ప్రవేశపెట్టారు. అనంతరం సమావేశాలు జనవరి 2వ తేదీకి వాయిదా పడ్డాయి. ఈ విడత సమావేశాలు పది రోజుల పాటు సాగే అవకాశం కనిపిస్తోంది. ప్రభుత్వం పలు కీలక బిల్లులను సభ ముందుకు తీసుకురానుంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిధి విస్తరణ, వార్డుల సంఖ్య పెంపుపై చట్ట సవరణలు చేయనున్నారు. ఓఆర్ఆర్ లోపల ఉన్న మున్సిపాలిటీలను విలీనం చేసే అంశంపై చర్చ జరగనుంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధనను తొలగించే చారి త్రాత్మక బిల్లుకు ఆమోదం తెలపనున్నారు. నదీ జలాల వివాదంపై సభలో వాడీవేడి చర్చ జరిగే సూచనలు ఉన్నాయి. కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల విషయంలో ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీసేందుకు సిద్ధమయ్యాయి. ప్రభుత్వం కూడా గత పాలకుల వైఫల్యాలను ఎండగట్టేందుకు అస్త్రాలను సిద్ధం చేసుకుంది. ప్రజా సమస్యలపై చర్చించేందుకు తమకు పూర్తి సమయం ఇవ్వాలని బీఆర్ఎస్ డిమాండ్ చేస్తోంది. బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమా వేశంలో సభ నిర్వహణ తేదీలపై స్పష్టత రానుంది.

**- కేసీఆర్ కు సీఎం రేవంత్ షేక్ హ్యాండ్**

అసెంబ్లీ హాల్‌లోకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాగానే ఒక అరుదైన దృశ్యం ఆవిష్కృతమైంది. ఆయన నేరుగా ప్రతిపక్ష నేత కేసీఆర్ సీటు వద్దకు వెళ్లారు. చిరునవ్వుతో కేసీఆర్‌ను పలకరిస్తూ కరచా లనం ఇచ్చారు. ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి ఆత్మీయంగా అడిగి తెలుసుకున్నారు. మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కూడా కేసీఆర్‌ను పలకరించారు. రాజకీయ వైరం ఉన్నప్పటికీ నేతల మధ్య కనిపించిన ఈ మర్యాద సభలో అందరినీ ఆకట్టుకుంది. సంతాప తీర్మానాల అనంతరం కేసీఆర్ రిజిస్టర్‌లో సంతకం చేసి సభ నుంచి నిష్క్రమించారు.

**- నిష్క్రమణపై కేసీఆర్నే అడగాలి: సీఎం**

సమావేశాల అనంతరం అసెంబ్లీ లాబీలో సీఎం రే వంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం మాట్లా డారు. ప్రతి సభ్యుడిని తాము గౌరవిస్తామని, కేసీఆ ర్‌ను ఇవాళే కాదు.. గతంలో ఆస్పత్రిలో కూడా కలి శానని గుర్తుచేశారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చిన తొలి రోజే ఎందుకు వెంటనే వెళ్లారో ఆయన్నే సమాధానం చెప్పాల్సి ఉందని పేర్కొన్నారు. కేసీఆర్.. మీరు.. ఏం మాట్లాడుకున్నారు? అని సీఎంను మీడియా ప్రతిని ధులు ప్రశ్నించగా.. మేమిద్దరం మాట్లాడుకున్నది మీకెలా చెబుతాం? అని సీఎం చమత్కరించారు.



# సర్పంచ్.. ఉప సర్పంచ్ సంతకాలు ఉంటేనే చెల్లింపులు

- రాష్ట్ర ప్రభుత్వం కీలక మార్గదర్శకాలు
- పంచాయతీ నిధుల వినియోగంలో పక్కాగా నిబంధనలు
- అన్ని జిల్లాల కలెక్టర్లకు చేరిన ఉత్తర్వులు

అక్షరదర్బార్, హైదరాబాద్ : గ్రామ పంచాయతీ నిధుల వినియోగం విషయంలో ప్రభుత్వం కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. నిధుల డ్రా కోసం సర్పంచ్ సంతకంతో పాటు ఉప సర్పంచ్ సంతకాన్ని తప్పనిసరి చేసింది. బ్యాంకుల నుంచి చెల్లింపులు జరగాలంటే ఇద్దరి సంతకాలు ఖచ్చితంగా ఉండాలి. పంచాయతీ నిధుల్లో పారదర్శకత తీసుకురావాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. నిధుల దుర్వినియోగానికి అడ్డుకట్ట వేయడం ద్వారా పాలనను మెరుగుపరచాలని భావిస్తోంది. జవాబుదారీతనం పెంచేందుకు ఈ నిబంధన ఎంతో ఉపయోగపడుతుంది. గ్రామాల్లో నిధుల నిర్వహణపై పూర్తి నిఘా ఉంచాలని అధికారులు నిర్ణయిం చారు. ప్రభుత్వ ఆదేశాలను కచ్చితంగా అమలు చేయాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచనలు వెళ్లాయి. పంచాయతీ అధికారులు నిబంధనల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాల్సి ఉంటుంది. నిబంధనలు పాటించని పక్షంలో బ్యాంకులు చెక్కులను తిరస్కరిం చాలి. దీనివల్ల స్థానిక సంస్థల నిధులు దుర్వినియోగం కాకుండా రక్షణ లభిస్తుంది. సర్పంచ్, ఉప సర్పంచ్ మధ్య సమన్వయం పెరిగి గ్రామ అభివృద్ధి సాఫీగా సాగుతుందని ప్రభుత్వం ఆశిస్తోంది. ఉమ్మడి సంతకాల విధానం వల్ల ఆర్థిక లావాదేవీల్లో పొరపాట్లు జరిగే అవకాశం తగ్గుతుంది. ప్రతి పైసా ఖర్చుపై స్పష్టమైన లెక్కలు ఉండేలా ఈ మార్పులు చేశారు.

# సీఎం రేవంత్ క్షమాపణ చెప్పాలి




అక్షరదర్బార్, హనుమకొండ: కొడంగల్ సభలో సీఎం రేవంత్ రెడ్డి వెలమలపై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే బహిరంగ క్షమాపణ చెప్పాలని వరంగల్ ఉమ్మడి జిల్లా వెలమ సంక్షేమ సంఘం సభ్యులు డిమాండ్ చేశారు. సోమవారం హనుమకొండలో మీడియాతో మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి ఒక బాధ్య తగల పదవిలో ఉండి కొడంగల్ సభలో వ్యక్తిగత కక్షతో అహంకా రపూరితంగా వెలమలను కించపరిచే విధంగా మాట్లాడారని అన్నారు. రేవంత్ రెడ్డి తన మాటలను వెనక్కి తీసుకొని బహిరం గంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వెలమ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నడిపల్లి వెంకటేశ్వర్ రావు, కార్యదర్శి కాకుల మర్రి ప్రవీణ్ రావు, సభ్యులు సిద్దూరు స్వామిరావు, పల్లెపాటి విద్యాసాగర్ రావు, లింగంపల్లి పాపారావు, తక్కలపల్లి అమృతరావు, గుజ్జ గోపాల్ రావు, తక్కలపల్లి బలరాంరావు పాల్గొన్నారు.

# రాంకీ ఇన్ ఫ్రాలో 102 ఫ్లాట్లు

అక్షరదర్బార్, వరంగల్: తెలంగాణా హౌసింగ్ బోర్డు ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ సమీపంలో అల్పాదాయ వర్గాల కోసం ఎల్ఐజీ ఫ్లాట్లను అందుబాటులోకి తెచ్చారు. వీటిని కొనుగోలు చేయడానికి ఆసక్తి ఉన్న వారు జనవరి 3 వరకు దరఖాస్తు చేసుకోవచ్చని, ఫ్లాట్లను 8న లాటరీ విధానంలో కేటాయిస్తామని హౌసింగ్ బోర్డు చీఫ్ ఇంజనీర్ సీవీ రమణారెడ్డి, కార్యదర్శి ఎస్ విమల ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ లో రాంకీ విల్లా ఇన్ ఫ్రా సంస్థ నిర్మించిన అపార్ట్ మెంట్ లలో 102 ఫ్లాట్లను అఫర్డబుల్ హౌసింగ్ కింద అల్పాదాయ వర్గాల ప్రజలకే కేటాయించా లన్న నిర్ణయం మేరకు వీటిని మార్కెట్ కంటే తక్కువ ధరలకే అందుబాటులోకి తెస్తున్నట్లు తెలిపారు. వీటిలో 33 ఫ్లాట్లు సుమారు 570 చదరపు అడుగుల (ఎస్ ఎఫ్ టీ), 29 ఫ్లాట్లు 558 ఎస్ ఎఫ్ టీ, 40 ఫ్లాట్లు 609 ఎస్ ఎఫ్ టీ విస్తీర్ణంలో ఉన్నాయని పేర్కొన్నారు. వీటి ధరలు కూడా రూ.19. 60 లక్షల నుంచి 21.35 లక్షల వరకు ఉందని వివరించారు.

**రేపు అధికారుల రాక**

ఈ ఫ్లాట్ల విక్రయం, కేటాయింపునకు సంబంధించి ప్రజలకు అవగాహన కల్పించడానికి రాంకీ ప్రాజెక్టు సైట్ వద్ద మంగళ వారం హౌసింగ్ బోర్డు అధికారులు అందుబాటులో ఉండను న్నారని ఆ ప్రకటనలో తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా వరంగల్ కు వస్తు న్నారని బోర్డు చీఫ్ ఇంజనీర్ రమణారెడ్డి, బోర్డు కార్యదర్శి ఎస్ విమల తెలిపారు. ఈ అధికారుల బృందం మంగళ వారం ఉదయం 11.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు అందుబాటులో ఉంటారు. ఫ్లాట్లకు సంబంధించి దరఖాస్తు చేసుకునే విధానం, కేటాయింపు పద్ధతులపై అవగాహన కల్పించడానికి అధికారులు అందుబాటులో ఉండనున్నారని ఆ ప్రకటనలో తెలిపారు.

# గడువులోగా పూర్తి చేయాలి

- వరంగల్ బస్ స్టేషన్ నిర్మాణ పనులపై కుడా వీసీ చాహత్ బాజుపాయ్
- అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పనుల పరిశీలన

అక్షరదర్బార్, వరంగల్: వరంగల్ లో పాత ఆర్టీసీ బస్ స్టేషన్ స్థలంలో నిర్మాణంలో ఉన్న అధునాతన బహుళ అంతస్తుల బస్ స్టేషన్ పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని కుడా వైస్ చైర్‌పర్సన్, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్ ఆదేశిం చారు. సోమవారం కమిషనర్ వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న ఆధునిక బస్ స్టేషన్ పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు. ఈ సందర్భంగా ఐదు అంతస్తుల్లో నిర్మించనున్న నూతన భవనం ఫౌండేషన్ పనులను పరిశీలించి, పనులు యుద్ధ ప్రాతిప దికన చేపట్టాలని కాంట్రాక్టర్లకు సూచించా రు. నిర్మాణ పనులు వేగవంతంగా, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా పూర్తి అయ్యేలా అధికారులు నిత్యం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. అనంతరం కమిషనర్ కాకతీయ మ్యూజికల్ గార్డెన్ అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు. ఇప్పటికే 90 శాతం పనులు పూర్తయిన నేపథ్యంలో, మిగిలి ఉన్న లైటింగ్, చిన్నపాటి ప్యాచ్ వర్క్ పనులను త్వరితగతిన పూర్తి చేసి గార్డెన్‌ను ప్రారంభానికి సిద్ధం చేయాలని సూచించారు. కమిషనర్ వెంట ప్రాజెక్టు అధికారి అజిత్ రెడ్డి, డిప్యూటీ ఇంజనీర్ రఘునాథ్, హార్టిక ల్చర్ ఆఫీసర్ ఆసిఫ్, పీఎంసీ ఆనంద్ పోలేటి, కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు. .






# మీ గొంతుక!
# మీ నమ్మకం!

## అక్షర దర్బార్

ప్రతి అక్షరం.. ప్రజా సంక్షేమం!

## ఎందుకు అక్షర దర్బార్?

- **నిజమైన వార్తలు** : నిష్పక్షపాతంగా, పారదర్శకంగా వార్తలను అందిస్తాం.
- **మీ సమస్యల పరిష్కారం** : స్థానిక సమస్యల నుండి ప్రభుత్వ పథకాల అమలు వరకు, మీ ప్రతి సమస్యను వెలుగులోకి తెస్తాం.
- **సమాజహితమే లక్ష్యం** : ప్రజల గొంతుకగా మారి, సామాజిక బాధ్యతతో పనిచేస్తాం.
- **ఈ-పేపర్ అందుబాటులో** : ఎక్కడ ఉన్నా, ఎప్పుడైనా మీ వార్తలను చదవండి.

డిజిటల్ విప్లవంలో భాగంకండి!

"అక్షర దర్బార్" ఈ-పేపర్ కోసం QR కోడ్‌ను స్కాన్ చేయండి.
వేగంగా, సులభంగా వార్తలను పొందండి.

**ప్రతిరోజూ మీ ఇంటికి, మీ మనసుకి చేరువగా "అక్షర దర్బార్"!**

## మీ నమ్మకమే మా బలం!

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, Padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State.
Editor : VEMULA RAJESHWAR RAO, Email : akshardarbarnews@gmail.com, Office No:7680992278 *RNI N0.TELTEL/2022/81915